సిరాజ్ ఆన్ డ్యూటీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: టీమ్ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం యూసుఫ్‌గూడలోని ఫస్ట్ బెటాలియన్‌లో సిరాజ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా బాధ్యతలు తీసుకున్నారు. గతేడాది తెలంగాణ ప్రభుత్వం సిరాజ్‌తో పాటు యువ బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగాలు కల్పించిన విషయం విదితమే.

యూపీ వారియర్స్ సారథిగా దీప్తి

లక్నో: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 లో యూపీ వారియర్స్ కొత్త కెప్టెన్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఆ జట్టుకు సారథిగా వ్యవహరించనుంది. రెగ్యులర్ కెప్టెన్ అలీస్సా హీలి కాలిగాయంతో సీజన్ మొత్తానికీ దూరమైన నేపథ్యంలో వారియర్స్ యాజమన్యం.. దీప్తికి ఆ బాధ్యతలు అప్పగించింది.

గుకేశ్ ఓటమి

హాంబర్గ్: ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్.. అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానాతో జరిగిన తొలి క్వార్టర్స్‌లో ఓటమిపాలయ్యాడు. 40 ఎత్తుల్లో ముగిసిన ఈ పోరులో కరువానాదే పైచేయి అయింది. ఆట ఆరంభంలోనే ఆధిక్యం సాధించినప్పటికీ గుకేశ్ దానిని చివరిదాకా నిలుపుకోలేకపోయాడు. సోమవారం ఈ ఇద్దరి మధ్య రెండో క్వార్టర్స్ మ్యాచ్ జరుగుతుంది.

సింధుకు గాయం

గువహతి: ఫిబ్రవరి 11-16 మధ్య చైనాలో జరగాల్సి ఉన్న ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ ప్రారంభానికి ముందు భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ షట్లర్ పీవీ సింధు గాయంతో ఈ టోర్నీ నుంచి తప్పుకుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన 'ఎక్స్' ఖాతాలో పంచుకుంది.

కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్‌కు అలవోక విజయం

రోహిట్ ధమాకా

రాణించిన గిల్, జడేజా • సిరీస్ టీమ్ఇండియా కైవసం • డకెట్, రూట్ పోరాటం వృథా

రోహిత్ (119)

2 వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన రెండో ఆటగాడు రోహిత్ (338). గేల్ (331) రికార్డును అతడు అధిగమించాడు. అఫ్రిది (351) అగ్రస్థానంలో ఉన్నాడు.

కటక్: టీమ్ఇండియా సారథి రోహిత్ శర్మ (90 బంతుల్లో 119, 12 ఫోర్లు, 7 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కటక్‌లోని బారాబతి స్టేడియం వేదికగా ఇంగ్లీష్ జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత్.. 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. రోహిత్‌తో పాటు శుభ్‌మన్ గిల్ (52 బంతుల్లో 60, 9 ఫోర్లు, 1 సిక్సర్), శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 44, 3 ఫోర్లు, 1 సిక్స్) మెరవడంతో ఇంగ్లండ్ నిర్దేశించిన 305 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్.. మరో 33 బంతులు మిగిలుండగానే ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు తరఫున జో రూట్ (72 బంతుల్లో 69, 6 ఫోర్లు), బెన్ డకెట్ (56 బంతుల్లో 65, 10 ఫోర్లు), లివింగ్‌స్టన్ (32 బంతుల్లో 41, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. రవీంద్ర జడేజా (3/35) బట్లర్ సేనను మరోసారి తన స్పిన్‌తో కట్టడి చేశాడు. రోహిత్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

హిట్‌మ్యాన్ షో

ఇటీవల కాలంలో పేలవ ఫామ్‌తో సతమతమవుతూ ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ ముందు తీవ్ర ఒత్తిడిలో ఉన్న రోహిత్.. క్రీజులో కుదురుకుంటే తాను ఎంత ప్రమాదకర బ్యాటరో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. ఛేదనలో ఒత్తిడి ఉన్నా కటక్‌లో హిట్‌మ్యాన్ తనదైన ఆటతీరుతో అభిమానులను అలరించాడు. ఇంగ్లండ్ అగ్రశ్రేణి బౌలర్లను క్లబ్ బౌలర్లుగా మార్చుతూ కటక్‌లో ఇంగ్లీష్ బౌలర్లతో కథాకళి ఆడించాడు. అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్లో 4, 6తో పరుగుల వేటను మొదలుపెట్టిన అతడి దూకుడు ఇన్నింగ్స్ ఆసాంతం కొనసాగింది. సకిబ్ మూడో ఓవర్లో రెండో బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ కొట్టిన కెప్టెన్.. అతడే వేసిన 5వ ఓవర్లో లాంగాఫ్ మీదుగా మరో భారీ షాట్ బాదాడు. భారత ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో స్టేడియంలోని ఫ్లడ్‌లైట్లు మొరాయిండంచంతో కాసేపు ఆటకు అంతరాయం ఏర్పడింది. కానీ ఇదేమీ రోహిత్ ఏకాగ్రతను దెబ్బతీయలేదు. ఆ తర్వాత అతడి పరుగుల వేట మరింత పెరిగింది. వుడ్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా సిక్సర్ బాదిన అతడు.. శతకం పూర్తయింది. గత వన్డేలో దూకుడుగా ఆడిన అయ్యర్.. కటక్‌లోనూ అదే జోరు కనబరిచాడు. వుడ్ 29 ఓవర్లో 4, 4, 6 బాదాడు. లివింగ్‌స్టన్ 30వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి షార్ట్ మిడ్‌వికెట్ వద్ద రషీద్ క్యాచ్ అందుకోవడంతో రోహిత్ అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. నాలుగో వికెట్‌కు రోహిత్, అయ్యర్ 70 పరుగులు జోడించారు. రోహిత్ నిష్క్రమించేటప్పటికే భారత్ విజయం దాదాపుగా ఖరారైంది. అయ్యర్ దురదృష్టవశాత్తూ రనౌట్‌గా వెనుదిరిగాడు. కెఎల్ రాహుల్ (10), హార్దిక్ (10) నిరాశపరిచినా అక్షర్ పటేల్ (41 నాటౌట్), జడేజా (11 నాటౌట్) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

రాణించిన టాపార్డర్

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ టాపార్డర్ అదరగొట్టడంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. ఓపెనింగ్ ద్వయం డకెట్, సాల్ట్ (26) ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా రషీద్ 9వ ఓవర్ల రెండు బౌండరీలతో 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు. మరో ఎండ్‌లో గిల్ కూడా నాయకుడి అండతో రెచ్చిపోయాడు. రషీద్ ఓవర్లో స్లాగ్ స్వీప్‌తో సిక్సర్ కొట్టిన ఈ పంజాబ్ కుర్రాడు అతడే వేసిన 15వ ఓవర్లో రెండు బౌండరీలతో తన కెరీర్‌లో 15వ అర్ధ శతకాన్ని సాధించాడు. వీళ్లిద్దరి దూకుడుతో 16 ఓవర్లకే భారత స్కోరు వికెట్ నష్టపోకుండా 127 పరుగులుగా నమోదైంది. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన ఓవర్టన్.. గిల్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో 136 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత వచ్చిన కోహ్లీ (5) సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు.

అయ్యర్ తోడుగా..

గిల్, కోహ్లీ ఔట్ అయినా రోహిత్ దూకుడు తగ్గలేదు. అప్పటికే 80లలోకి వచ్చిన అతడికి శ్రేయస్ తోడవంతో భారత్ గెలుపు దిశగా మరింత వేగంగా దూసుకెళ్లింది. వుడ్ 23వ ఓవర్లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాది 90లలోకి చేరిన హిట్‌మ్యాన్.. రషీద్ 26 ఓవర్లో రెండో బంతిని ముందుకొచ్చి లాంగాఫ్‌లో సిక్సర్‌గా మలిచి తన కెరీర్‌లో 32వ శతకాన్ని నమోదుచేశాడు. 76 బంతుల్లోనే అతడి డకెట్ అయితే బౌండరీలతో రెచ్చిపోయాడు. హర్షిత్, షమీ, హార్దిక్ బౌలింగ్‌లో ఓవర్‌కు రెండు ఫోర్లకు తక్కువ కాకుండా బాదాడు. డకెట్ దూకుడుతో షమీ (1/66), రాణా (1/62), పాండ్యా (1/53) భారీగా పరుగులిచ్చుకున్నారు. అయితే కెరీర్‌లో తొలి వన్డే ఆడుతున్న వరుణ్ చక్రవర్తి.. 11వ ఓవర్లో సాల్ట్‌ను ఔట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్‌నిచ్చాడు. ఇదే ఓవర్లో బౌండరీతో అర్ధ సెంచరీ పూర్తిచేసి ప్రమాకరంగా మారిన డకెట్‌ను 16వ ఓవర్‌లో జడేజా ఔట్ చేయడంతో రోహిత్ సేన ఊపిరి పీల్చుకుంది. స్పిన్నర్ల రంగప్రవేశంతో ఇంగ్లండ్ స్కోరు వేగం కూడా కాస్త నెమ్మదించింది. వెనక్కిపంపగా అర్ధ సెంచరీ తర్వాత రూట్ మరోసారి జడ్డూ మాయకు బలవడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఆఖర్లో లివింగ్‌స్టన్ మెరుపులతో ఆ జట్టు 300 పరుగుల మార్కును దాటింది.

గిల్ (60)

డకెట్ నిష్క్రమించినా రూట్, బ్రూక్ (31) కలిసి మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. బ్రూక్‌ను రాణా బోల్తా కొట్టించాడు. అప్పటికే క్రీజులో కుదురుకున్న రూట్.. కెప్టెన్ జోస్ బట్లర్ (34) తో కలిసి ఇంగ్లండ్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. బట్లర్‌ను హార్దిక్

సంక్షిప్త స్కోర్లు

ఇంగ్లండ్: 49.5 ఓవర్లలో 304 ఆలౌట్ (రూట్ 69, డకెట్ 65, జడేజా 3/35, హార్దిక్ 1/53); **భారత్:** 44.3 ఓవర్లలో 308/6 (రోహిత్ 119, గిల్ 60, ఓవర్టన్ 2/27, లివింగ్‌స్టన్ 1/29)

తెలంగాణకు రెండు కాంస్యాలు

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన మహిళల నెట్‌బాల్, మహిళల 4X100 మీటర్ల రిలేలో తెలంగాణ క్రీడాకారులు కాంస్యాలతో మెరిశారు. మహిళల 4X100 మీటర్ల రిలేలో నిత్య, సింధు, నంధిని, మైథిలితో కూడిన బృందం 47.58 సెకన్లలో రేసును పూర్తిచేసింది. కర్నాటకకు స్వర్ణం, కేరళకు రజతం దక్కాయి. ట్రాడిషనల్ నెట్‌బాల్‌లో తెలంగాణ అమ్మాయిలు బృందం..

ఉత్తరాఖండ్‌ను ఓడించి కాంస్యాన్ని సొంతం చేసుకుంది.

లంకలో 14 ఏండ్ల తర్వాత..

గాలె: శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. సోమవారం గాలె వేదికగా ముగిసిన రెండో టెస్టులో ఆసీస్.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆట నాలుగో రోజు లంక నిర్దేశించిన 75 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. 2011 తర్వాత శ్రీలంకలో కంగారూలకు ఇదే తొలి టెస్టు సిరీస్ విజయం కావడం విశేషం. లంక గడ్డపై చివరిసారిగా ఆ జట్టు 2011లో రికీ పాంటింగ్ సారథ్యంలో సిరీస్ గెలిచింది. రెండు టెస్టులలోనూ బ్యాటింగ్ వైఫల్యాలతో విఫలమైన లంక సిరీస్‌ను నిలబెట్టుకోకపోగా ఘోర ఓటములను చవిచూడాల్సి వచ్చింది. కాగా ఈ టెస్టు ముగియడంతో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2023-25 సైకిల్‌లో ఫైనల్ మాత్రమే మిగిలుంది. ఈ ఏడాది జూన్‌లో లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య తుదిపోరు జరుగనుంది. పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా 69.44 శాతంతో అగ్రస్థానంలో ఉండగా ఆసీస్ 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. 50 శాతం పాయింట్లతో భారత్ మూడో స్థానంతో ముగించింది.

అంకిత్ శతకం

కోల్‌కతా: ముంబైతో ఈడెన్ గార్డెన్‌లో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్స్ పోరులో హర్యానా కెప్టెన్ అంకిత్ కుమార్ (136) శతకంతో మెరిశాడు. అంకిత్‌కు తోడు యశ్‌వర్ధన్ (36), లక్ష్య (34) రాణించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి హర్యానా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 263/5 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 52 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ముంబై.. కొటియాన్ (97), ములాని (91) పోరాటంతో 315 పరుగులకు ఆలౌట్ అయింది. తమిళనాడు, విదర్భ మధ్య నాగ్‌పూర్‌లో జరుగుతున్న మరో క్వార్టర్స్ మ్యాచ్‌లో తమిళనాడు కష్టాల్లో చిక్కుకుంది. రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఆ జట్టు.. ఆట ముగిసే సమయానికి 159/6 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో తమిళనాడు ఇంకా 194 పరుగులు వెనుకంజలో ఉంది. విదర్భ బౌలర్ ఆదిత్య ధాత్రే (4/18) ధాటికి తమిళనాడు టాపార్డర్ కుప్పకూలింది.

సెన్సిబుల్ డైరెక్టర్‌కి గ్రీన్‌సిగ్నల్?



ప్రస్తుతం 'మాస్ జాతర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు రవితేజ. కథానాయికగా శ్రీలీల నటిస్తున్న ఈ చిత్రం ద్వారా రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాణం తుదిదశకు చేరుకుంది. సినిమాను మేలో విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఇదిలావుంటే.. రవితేజ చేయబోయే సినిమాల లిస్ట్‌లో ఓ ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ వచ్చి చేరినట్టు తెలుస్తున్నది. రామ్‌తో 'నేను శైలజ', సాయిదుర్గతేజ్‌తో 'చిత్రలహరి' చిత్రాలను తెరకెక్కించి, విజయాలను అందుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటించనున్నారట. ఇటీవలే రవితేజకు కిషోర్ ఓ ఆసక్తికరమైన కథను వినిపించారట. రవితేజకు కూడా ఆ కథ బాగా నచ్చిందని తెలుస్తున్నది. ఈ వేసవి నుంచే ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లనున్నట్టు ఫిల్మ్ వర్గాల టాక్. ఈ సినిమాను నిర్మించే నిర్మాణ సంస్థ, ఇతర వివరాలు తెలియాల్సివుంది.

చిత్రం

విజయ్ సినిమాలో సంజయ్?

విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'తో డైరెక్టరయ్యారు రాహుల్ సంకృత్యాన్. ఆ సినిమా బాగా ఆడింది. ఆ తర్వాత నానితో 'శ్యామ్ సింగరాయ్' తీసి, భారీ విజయాన్ని అందుకుని సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ల లిస్ట్‌లో చేరారాయన. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల మూడోవారంలో షూటింగ్ మొదలుకానుందని తెలుస్తున్నది. మొదటి షెడ్యూల్‌లో హీరో ఎంట్రీ సీన్స్ తీస్తారట. ఇదిలావుంటే.. ఈ సినిమాలో కథ రీత్యా కీలకమైన ఓ అతిథి పాత్ర ఉందట. ఆ పాత్రలో బాలీవుడ్ సీనియర్ హీరో సంజయ్‌దత్ కనిపించనున్నట్టు టాక్. 1854-78 మధ్యకాలంలో జరిగే కథతో రూపొందుతున్న ఈ సినిమాలో హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ సినిమాకోసం దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఎంచుకుంటున్న పాత్రధారుల్ని బట్టి, సినిమా స్థాయి అవగతమవుతోంది. దీనికి సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

మాకు గ్రూపుల్లేవ్.. మేమంతా ఒకే కాంపౌండ్

'నువ్వు బాలకృష్ణ కాంపౌండ్ కదా.. మెగా కాంపౌండ్‌కి ఎప్పుడెళ్లావ్.. అని ఎవరో అంటే.. 'నా ఇంటికి కాంపౌండ్ వాల్ ఉంది కానీ.. ఇండస్ట్రీకి లేదు' అని సమాధానమిచ్చాడు విశ్వక్. అతని సమాధానం నాకు నచ్చింది. తను చెప్పింది నిజం. ఇండస్ట్రీ ఒకే కుటుంబం. మేమంతా ఒకటే కాంపౌండ్. ఇక ఈ సినిమా విషయానికొస్తే.. ట్రైలర్ చూస్తేనే అర్థమైంది సినిమా హిట్ అని. విశ్వక్ లేడీ గెటప్ సూపర్. తను బహుముఖ ప్రజ్ఞాశాలి. తప్పకుండా పెద్దస్థాయికి వెళ్తాడు.' అని అగ్ర నటుడు చిరంజీవి అన్నారు. విశ్వక్‌సేన్ హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన చిత్రం 'లైలా'. ఆకాంక్షశర్మ కథానాయిక. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అతిథిగా విచ్చేసిన చిరంజీవి, పై విధంగా స్పందించారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ 'నన్ను నమ్మి ఈ కథను నా దగ్గరకు తెచ్చిన దర్శకనిర్మాతలకు థ్యాంక్స్. కథ నారేట్ చేసేటప్పుడే నవ్వించేశాడు డైరెక్టర్ రామ్‌నారాయణ్. దానికి తగ్గట్టే తెరపై నేను నవ్వించానని అనుకుంటున్నా. అన్నదానం ఎంత గొప్ప పనో.. అందర్నీ నవ్వించి పంపడం అంత గొప్ప పని. ఈ సినిమా ద్వారా మేం చేయబోయేది అదే.' అన్నారు. ఇంకా గెస్ట్‌గా విచ్చేసిన అనిల్ రావిపూడితో పాటు చిత్రయూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెగా లీక్

అనిల్ రావిపూడి దర్శకత్వంలో తాను నటించనున్న సినిమా గురించి చిరంజీవి చెబుతూ 'సమ్మర్‌లో షూటింగ్ మొదలుపెడతాం. రిలీజ్‌ని ప్లాన్ చేయలేదు. మంచి కామెడీ కథతో ఆ సినిమా రూపొందనుంది' అని తెలిపారు.

శంభాజీ నా కెరీర్‌లోనే కష్టమైన పాత్ర

' 'ఛావా'లో నేను పోషించిన శంభాజీ పాత్ర సాహసవంతమైనది. అయితే.. ఆ పాత్ర పోషణ కోసం నేను నిజంగానే సాహసాలు చేయాల్సొచ్చింది. నా కెరీర్‌లో అతి కష్టమైన పాత్ర శంభాజీ మహారాజ్ పాత్ర.' అని చెప్పారు హీరో విక్కీ కౌశల్. ఆయన ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'ఛావా'. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవితం ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో శంభాజీగా విక్కీ నటించగా, ఆయన భార్య యేసుభాయ్ పాత్రను రష్మిక పోషించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా విక్కీ కౌశల్ ఇచ్చిన ఇంటర్వ్యూలో 'ఛావా' గురించి ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. 'సినిమా ఒప్పుకున్నప్పుడే దర్శకుడు లక్ష్మణ్ చెప్పారు. 'నాకు జానాన్ని మోసం చేయడం చేతకాదు. అందుకే వీఎఫ్‌ఎక్స్ వాడను. సాధ్యమైనంతవరకూ సహజంగానే తీస్తా. గుర్రపు స్వారీ, కత్తి సాము, అభినయం, ఫైట్స్.. ఇలా అన్ని విషయాల్లో సంతృప్తి చెందేవరకూ షూట్ మొదలుపెట్టను.. నువ్వు సహకరించగలిగితేనే చెయ్..' అని నిర్మొహమాటంగా చెప్పేశారు. ఆయనలోని నిజాయితీ నచ్చి, పూర్తిగా సహకరించా. ధృఢకాయం కోసం కఠోరమైన వర్కౌట్లు చేశా. సుమారు ఏడు నెలలు కష్టపడ్డాక అనుకున్నది సాధించా. పాత్రకోసం జుత్తు, గడ్డం పెంచా. ఇందులో ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా నటించారు. తన నటనతో పాత్రకు ప్రాణం పోశారు. రెండువేల మంది జూనియర్ ఆర్టిస్టులు, 500మంది స్టంట్ మాస్టర్స్ ఈ సినిమాకోసం పనిచేశారు. ఏ విషయంలోనూ దర్శకుడు రాజీ పడలేదు. విడుదల రోజు దగ్గరపడుతున్న కొద్దీ ఉద్విగ్నత ఎక్కువైపోతోంది. సినిమా తప్పకుండా నచ్చుతుందని నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు విక్కీ కౌశల్.

ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్

సురేష్ రవి, ఆశా వేంకటేష్ జంటగా రూపొందుతోన్న చిత్రం 'చంద్రేశ్వర్'. జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకుడు. డాక్టర్ రవీంద్ర చారి నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. నిర్మాత మాట్లాడుతూ 'ఆర్కియాలజీ నేపథ్యంలో సాగే ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. ఈ కథలో డివోషనల్ టచ్ కూడా ఉంటుంది. సాంకేతికంగా సినిమా రిచ్‌గా ఉటుంది. అన్ని హంగులతో ఈ నెలాఖరుకు సినిమాను విడుదల చేస్తాం.' అని తెలిపారు. నిగలగళ్ రవి, బోసే వెంకట్, ఆడుకాలం మురుగదాస్ గజరాజ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్వీ సియోన్ ముత్తు, సంగీతం: జెరాడ్ ఫిలిప్స్.

బన్నీకి నో.. తారక్‌కి ఎస్?

ఖాన్‌లతో జత కట్టకుండా.. సోలోగా తొమ్మిదొందల కోట్ల హిట్‌ను కొట్టిన క్రెడిట్ శ్రద్ధా కపూర్‌ది. 'స్త్రీ2' తర్వాత బాలీవుడ్‌లో ఆమె క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆమెతో సినిమా చేసేందుకు నిర్మాతలు క్యూ కడుతున్న పరిస్థితి. ఇంతటి క్రేజ్‌ని ఎంజాయ్ చేస్తూ.. ఓ ఐటమ్ సాంగ్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట శ్రద్ధా కపూర్ . ప్రస్తుతం బీటౌన్‌లో ఈ వార్త చర్చనీయాంశమైంది. హృతిక్, తారక్ కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ 'వార్ 2'లోని కీలక సన్నివేశంలో వచ్చే ఐటమ్‌నంబర్ కోసం శ్రద్ధను సంప్రదించారట దర్శకుడు అయాన్ ముఖర్జీ. సింగిల్ సిట్టింగ్‌లోనే ఈ పాటలో నర్తించేందుకు శ్రద్ధ ఓకే చెప్పిందట. హీరోయిన్‌గా చేస్తే ఇచ్చేంత పారితోషికం ఒక్క పాటకే ఇచ్చేందుకు అగ్రిమెంట్ కుదరటం వల్లే శ్రద్ధా కపూర్ ఓకే చెప్పిందని బీటౌన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి రెండేళ్ల క్రితం ఐటమ్ సాంగ్ కోసమే 'పుష్ప2' టీమ్ శ్రద్ధా కపూర్‌ని సంప్రదించింది. కానీ ఆమె ఒప్పుకోలేదు. దాంతో ఆ ఛాన్స్ శ్రీలీలను వరించింది. ఇప్పుడు 'వార్ 2' సాంగ్‌కి మాత్రం శ్రద్ధ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. అంటే.. బన్నీకి నో చెప్పి.. తారక్‌కు ఎస్ చెప్పిందన్నమాట. ప్రస్తుతం ఈ విషయంపై బాలీవుడ్‌లో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

ఆ ఇద్దరు సర్‌ప్రైజ్ చేస్తారు

డ్యాన్స్ ప్రేమికులను అలరించిన 'డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1' డాన్స్ షోకు కొనసాగింపుగా రూపొందిన డ్యాన్స్ షో 'డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్‌ఫైర్'. ఈ నెల 14 నుంచి ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహాలో ప్రీమియర్‌కు ఈ డాన్స్ షో రెడీ అయ్యిందని ప్రముఖ యాంకర్, దర్శకుడు, డాన్స్ ఐకాన్ సీన్ 2 హోస్ట్ అయిన ఓంకార్ తెలిపారు. తాను, ఫరియా అబ్దుల్లా హోస్టులుగా, శేఖర్ మాస్టర్ జడ్జ్‌గా వ్యవహరిస్తున్నామని, సీజన్1ను మించేలా సీజన్2 ఉంటుందని, ఈ డాన్స్ ఐకాన్2-వైల్డ్ ఫైర్‌లో అయిదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తారని, ముఖ్యంగా ఇద్దరు పిల్లల పెర్‌ఫార్మెన్స్ టాక్ ఆఫ్‌ది టౌన్ అవుతుందని ఓంకార్ తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ముగ్గురు హోస్ట్‌లతో పాటు నలుగురు మెంటార్స్ కూడా ఉంటారని, డ్యాన్సర్స్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్‌గా వ్యవహరిస్తారని, ఫస్ట్ రౌండ్ విజేతల్ని ఆ మెంటార్సే నిర్ణయిస్తారని, సెకండ్ రౌండ్ విజేతను నిర్ణయించేది మాత్రం ప్రేక్షకులేనని ఓంకార్ తెలిపారు.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.